ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. NDA పార్లమెంటరీ పార్టీ వ్యూహాత్మక సమావేశం మంగళ్ మిలన్ ఈ ఉదయం పార్లమెంట్ హౌస్‌లో జరగనుంది.
2. 2032 నాటికి ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో భారత్ 5 శాతం వాటాను సాధించేందుకు ఒక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.
3. భారతదేశ ప్రజాస్వామ్య , అభివృద్ధిలో పంచాయతీ రాజ్ సంస్థలు అత్యంత కీలకమైనవని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు.
4. గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ లో మహిళల షాట్ పుట్ F57 పోటీల్లో భారత పారా షాట్ పుటర్ శర్మిలా ధంకర్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.

**NDA MEETING**

NDA పార్లమెంటరీ పార్టీ వ్యూహాత్మక సమావేశం మంగళ్ మిలన్ ఈ ఉదయం పార్లమెంట్ హౌస్‌లో జరగనుంది. పార్లమెంట్ సమావేశాల సమయంలో కూటమి పూర్తి ఐక్యతను చాటిచెప్పే లక్ష్యంతో సంప్రదాయబద్ధంగా ప్రతి మంగళవారం ఈ సమావేశాలు నిర్వహిస్తారు. ఈ నెల 21న జరిగిన సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా భవిష్యత్తులో జరిగే పరీక్షల్లో పేపర్ లీకేజీలను నిరోధించడానికి భాగస్వాములందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే , ఇటీవల జరిగిన NEET పరీక్ష పేపర్ లీకేజీలకు

పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, దేశ యువత ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

**NSD**

**PARLIAMENT**

వర్షాకాల సమావేశాల ఆరో రోజు కూడా ప్రతిపక్షాల నినాదాలు, ఆందోళనల మధ్య పార్లమెంటు ఉభయ సభల కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. సమావేశాల రెండో వారం మొదటి రోజున, నీట్ వివాదంపై నిరసన తెలిపిన విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్ లను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేయడంతో లోక్‌సభ, రాజ్యసభలు పదేపదే వాయిదా పడ్డాయి.

ప్రతిపక్షాల గందరగోళం మధ్యే, నిన్న లోక్‌సభలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ అమెండ్‌మెంట్ బిల్లు, 2026' ప్రవేశపెట్టారు. ఈ బిల్లు 2024 నాటి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించింది. విద్యార్థుల భవిష్యత్తును కాపాడుతూనే, బలమైన చట్టపరమైన చట్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పరీక్షా విధానంలో పారదర్శకత, నిష్పక్షపాతం, సమగ్రతను బలోపేతం చేయడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో నేరస్థులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, పది కోట్ల రూపాయల వరకు జరిమానా, దోషుల ఆస్తుల జప్తు వంటి కఠినమైన నిబంధనలను చేర్చారు. మరోవైపు, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు సభలో చర్చ జరగకుండా ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్న ప్రతిపక్షాల తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. స్పీకర్, ప్రభుత్వం పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉభయ సభలలోనూ తమ స్థానాల నుండి లేచి నిరసనలు కొనసాగించారు.

బైట్ ... రిజీజు, కేంద్ర మంత్రి

గందరగోళం కొనసాగడంతో, లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఈరోజుకి వాయిదా పడ్డాయి. ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల సమావేశాలలో ఇప్పటివరకు పార్లమెంటులో ఎలాంటి ముఖ్యమైన చర్చలు జరగలేదు.

NSD

**GOYAL - TOY SECTOR**

బొమ్మల రంగానికి మద్దతుగా నిలిచేందుకు , 2032 నాటికి ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో భారతదేశం ఐదు శాతం వాటాను సాధించడంలో సహాయపడేందుకు ఒక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నిన్న న్యూఢిల్లీలో DPIIT నిర్వహించిన బొమ్మల రంగంలో వ్యాపారుల సమావేశంలో కేంద్ర వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా గోయల్ మాట్లాడుతూ … భారతదేశ బొమ్మల పరిశ్రమ వృద్ధి అనేది 'వికసిత్ భారత్ ' లక్ష్యం వైపు దేశం సాధిస్తున్న పురోగతిని ప్రతిబింబిస్తుందని అన్నారు. అధునాతన సాంకేతికత , అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు, నాణ్యమైన బ్రాండింగ్ , అంతర్జాతీయ విలువ లతో అనుసంధానం ద్వారా పూర్తి స్థాయి దేశీయ ఉత్పాదక పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని పరిశ్రమ వ్యాపారులకు మంత్రి పిలుపునిచ్చారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన భారతీయ బొమ్మల బ్రాండ్‌లను ఉత్పత్తి చేసేందుకు, మంచి డిజైన్ , స్థిరత్వం, భారీ స్థాయి ఉత్పత్తి , ఎగుమతులపై దృష్టి పెట్టాలని ఆయన పరిశ్రమను కోరారు.

**NSD**

**PANCHAYATI RAJ- SAMARTH PORTAL**

భారతదేశ ప్రజాస్వామ్య , అభివృద్ధి ప్రయాణంలో పంచాయతీ రాజ్ సంస్థలు అత్యంత కీలకమైనవని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో 'ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం ' - 'సమర్థ్ పంచాయతీ పోర్టల్ ' ను ప్రారంభిం చిన సందర్భంగా మాట్లాడుతూ ఆయన… వికసిత్ భారత్ 2047 విజన్‌కు అనుగుణంగా ఆర్థికంగా

బలోపేతమైన, సాంకేతికంగా సాధికారత సాధించిన , స్వయం సమృద్ధి గల పంచాయతీలను నిర్మించే దిశగా ఈ కార్యక్రమాలు ఒక ముఖ్యమైన అడుగని సింగ్ పేర్కొన్నారు. డిజిటల్ సాధనాలు, స్థిరమైన ఆదాయ వనరులతో పంచాయతీ రాజ్ సంస్థలను బలోపేతం చేయడం ద్వారా క్షేత్రస్థాయి పాలన మెరుగుపడుతుందని , అలాగే సమగ్ర గ్రామీణ అభివృద్ధి వేగవంతం అవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, పంచాయతీ రాజ్ సంస్థల కోసం 'మోడల్ ఓన్ సోర్స్ ఆఫ్ రెవెన్యూ రూల్స్' ను కూడా మంత్రి విడుదల చేశారు.

**NSD**

**PM-SKYROOT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న స్కైరూట్ ఏరోస్పేస్‌కు చెందిన పవన్ చందన , నాగ భరత్ డాకాలతో సమావేశమయ్యారు. విక్రమ్-1 సాధించిన విజయం, ఇతర ఆసక్తికరమైన అంశాలు వారి చర్చలలో ప్రముఖంగా చోటుచేసుకున్నట్లు మోదీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. వారి ప్రయాణం గురించి , వారి భవిష్యత్తు ప్రణాళికల గురించిన వివరాలను తెలుసుకుని ప్రధానమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. వారిలోని ఆశయం , సానుకూలత భారతదేశపు శక్తివంతమైన ప్రైవేట్ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ స్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. అలాగే , స్కైరూట్ ఏరోస్పేస్ బృందానికంతటికీ మోదీ తన శుభాకాంక్షలు తెలియజేశారు.

NSD

**SCINDIA DONER MEETING**

ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా న్యూఢిల్లీలో తన మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ శాఖ చేపట్టిన 'యూనిక్ సెల్లింగ్ ప్రొపోజిషన్ ' పురోగతిని సమీక్షించడానికి ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... USP అనేది పూర్తిగా రాష్ట్రాల నేతృత్వంలో నడిచే కార్యక్రమమని , ప్రతి రాష్ట్ర ప్రభుత్వం తన బలాలు , స్థానిక ఆకాంక్షల

ఆధారంగా తన ప్రతిష్టాత్మక ఉత్పత్తిని గుర్తిస్తుందని చెప్పారు. దీని అమలును వేగవంతం చేయడానికి కేంద్ర మంత్రిత్వ శాఖలు , రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేయడం , అందరు భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకురావడం , అనుసంధానకర్తగా వ్యవహరించడమే తమ మంత్రిత్వ శాఖ పాత్ర అని పేర్కొన్నారు.

**NSD**

**CWG - MEDALS**

గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ లో భారత పారా షాట్ పుటర్ శర్మిలా ధంకర్ , మహిళల షాట్ పుట్ F57 పోటీల్లో 9.81 మీటర్లలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. దీంతో కామన్వెల్త్ గేమ్స్ పారా-అథ్లెటిక్స్ లో బంగారు పతకం సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా శర్మిల చరిత్ర సృష్టించారు. మరోవైపు , స్కాట్స్ టౌన్ స్టేడియంలో జరిగిన పురుషుల హైజంప్ ఈవెంట్‌లో భారత హైజంపర్ సర్వేష్ కుషారే రజత పతకాన్ని సాధించారు. ఫైనల్‌లో పోటీపడిన కుషారే 2.25 మీటర్ల ఎత్తును విజయవంతంగా దాటారు. ఈ ఈవెంట్‌లో జమైకాకు చెందిన రొమైన్ బెక్ఫోర్డ్ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు.

వెయిట్‌లిఫ్టర్లు వల్లూరి అజయ్ బాబు , జ్ఞానేశ్వరి యాదవ్ చెరో రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు.

మహిళల షాట్ పుట్ F57 ఈవెంట్‌లో షాట్ పుటర్ శిల్పా శైల - కాంస్య పతకాన్ని దక్కించుకున్నారు.

దీనితో, గ్లాస్గో 2026 కామన్వెల్త్ గేమ్స్ లో భారతదేశం మొత్తం పతకాల సంఖ్య 10కి చేరింది. ఇందులో 2 స్వర్ణాలు, 5 రజతాలు, 3 కాంస్య పతకాలు ఉన్నాయి.

**NSD**

**EVE IMD-WEATHER**

ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, హర్యానా, పంజాబ్, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇటువంటి వాతావరణ పరిస్థితులే కర్ణాటక, మధ్య మహారాష్ట్ర, దక్షిణ కర్ణాటక, విదర్భలలో కూడా కొనసాగే అవకాశం ఉంది. ఈ నెల 31వ తేదీ వరకు తీరప్రాంత ఆంధ్రప్రదేశ్ , రాజస్థాన్, గుజరాత్, జార్ఖండ్, కేరళ, మాహె, కొంకణ్, గోవా, మధ్యప్రదేశ్, ఉత్తర కర్ణాటక అంతర్గత ప్రాంతాలు , తెలంగాణలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**SJ MP-I 28-07-2026**

**NDA MEETING**

The National Democratic Alliance (NDA) Parliamentary Party's weekly strategy meeting, known as Mangal Milan, will be held in the Parliament House this morning. The meetings are traditionally held on Tuesdays during Parliament sessions with an aim to demonstrate complete alliance unity. The meeting last took place on the 21st of this month when Prime Minister Narendra Modi had called for coordinated efforts by all stakeholders to prevent paper leaks in future examinations across the country. The Prime Minister had also reiterated the Government's commitment to ensuring strict action against those involved in recent NEET examination paper leaks and safeguarding the interests of the country's youth.

**PRIYA/0557HRS**

**SWATI EP-I 27.07.2026**

**PARLIAMENT-V/C**

For the sixth consecutive day of the Monsoon Session, the proceedings of both the Houses of Parliament continued to remain disrupted amid ruckus by the Opposition. On the first day of the second week of the session, Lok Sabha and Rajya Sabha faced repeated adjournments as opposition members demanded withdrawal of FIRs filed against students during the protest on the NEET issue. Lok Sabha saw four adjournments while Rajya Sabha faced five adjournments. Amid opposition

uproar, the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 was introduced in the Lok Sabha today. The Bill seeks to amend the Public Examinations (Prevention of Unfair Means) Act, 2024.The legislation aims to strengthen the transparency, fairness, and integrity of the examination system by establishing a robust legal framework while safeguarding the future of students. It incorporates several significant provisions, including stringent penalties such as imprisonment for up to ten years, fines of up to ten crore rupees, and the seizure of the properties of convicted offenders. Parliamentary Affairs Minister Kiren Rijiju alleged that Congress and its allies are deliberately not allowing discussion in the House. He condemned the conduct of the opposition parties for obstructing the proceedings. Despite repeated appeal from the Chair and the Government, the opposition members were on their feet in both Houses. As the pandemonium continued, both Lok Sabha and Rajya Sabha were adjourned for the day to meet on Tuesday. During the ongoing Monsoon Session so far, no substantive business has been transacted in the Parliament. With Anupam Mishra, Anand Kumar, Akashvani News, Delhi.
**<><><>ANUPAM/ANAND/1932**

**EVE IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast an orange color warning for heavy to very heavy rainfall over Odisha, Chhattisgarh, Delhi, Haryana, Punjab, Chandigarh, Himachal Pradesh, Uttar Pradesh and Uttarakhand tomorrow. Similar weather conditions are likely to prevail over Coastal Karnataka, Madhya Maharashtra, South Interior Karnataka and Vidarbha till tomorrow. The weather agency has predicted heavy rainfall over Coastal Andhra Pradesh, Rajasthan, Gujarat, Jharkhand, Kerala, Mahe, Konkan and Goa, Madhya Pradesh, North Interior Karnataka and Telangana till 31st of this month. IMD has also forecast heavy rainfall conditions over Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura till 2nd of the next month. The Met Department said that thunderstorms accompanied by lightning and gusty winds are likely to prevail over the Andaman and Nicobar Islands, Coastal Andhra Pradesh, Gangetic West Bengal, Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana during the next two to three days. Similar weather conditions are expected over Jammu and Kashmir and Ladakh till 2nd of the next month. Meanwhile, hot and humid weather conditions are expected to

prevail at isolated places over Coastal Andhra Pradesh till tomorrow.

**SWATI EP-I 27.07.2026**

**PM-SKYROOT**

Prime Minister Narendra Modi today interacted with Pawan Chandana and Naga Bharath Daka of Skyroot Aerospace. In a social media post, Mr. Modi highlighted that the success of Vikram-1 featured prominently in their discussion, along with several other interesting topics. The Prime Minister expressed happiness after hearing about their journey and insights into their future plans. He said their energy, ambition and positivity reflect the vibrant spirit of India’s private space ecosystem. Mr. Modi also extended his best wishes to the entire Skyroot Aerospace team.

<><><>**BHANU/2045 HRS**

**BAIG: MS NP-I 27.07.2026**

**SCINDIA DONER MEETING**

Union Minister for Development of North Eastern Region, Jyotiraditya Scindia, today chaired the Ministry of Development of North Eastern Region (MDoNER)'s Parliamentary Consultative Committee meeting in New Delhi to review the progress of its flagship 'Unique Selling Proposition' (USP) initiative. During the meeting, the Minister emphasised that the USP initiative is fundamentally state-driven, with each State Government identifying its flagship product based on its comparative strengths and local aspirations. He stated that the Ministry's role is to facilitate convergence, coordinate with Central Ministries and State Governments, and bring together all stakeholders to accelerate implementation.

Highlighting the Ministry's Whole-of-Government approach, Mr Scindia said, the Ministry is acting as an aggregator by bringing together Central Ministries, State Governments, implementing agencies, Farmer Producer Organisations (FPOs) among others. He underlined that the flagship projects are being implemented through convergence of schemes and resources to maximise outcomes through collaborative action.

The flagship initiatives currently being implemented include the Kiwi Mission in Arunachal Pradesh, Muga Silk Mission in Assam, Lakadong Turmeric Mission in Meghalaya, and Ginger Mission in Mizoram. The Minister informed the Committee that the immediate strategy is to successfully establish one flagship product in each State before expanding to additional sectors in subsequent phases.

<><>BHANU/2205 HRS

**SJ MP-I 28.07.2026**

**GOYAL - TOY SECTOR**

The government has announced the setting up of a task force to support the toy sector and help India achieve a five per cent share in the global toy market by 2032. Union Commerce and Industry Minister Piyush Goyal made the announcement while addressing a stakeholder meeting on the toy sector organised by the Department for Promotion of Industry and Internal Trade, DPIIT, in New Delhi yesterday. The Ministry of Commerce and Industry said that the task force will focus on integrating the country's toy industry with global value chains, strengthening manufacturing capabilities and improving ease of doing business. On the occasion, Mr Goyal said the growth of India's toy industry reflects the country's progress towards the goal of Viksit Bharat. The Minister called upon industry stakeholders to build a complete domestic manufacturing ecosystem backed by advanced technology, global quality standards, stronger branding and greater integration with international value chains. He also urged the industry to focus on innovation, design excellence, sustainability, scale and exports to create globally recognised Indian toy brands. During the event, the Minister also launched the Toy Sector Playbook, a comprehensive roadmap aimed at strengthening manufacturing, innovation and exports. The playbook provides guidance to manufacturers, MSMEs, startups, investors and entrepreneurs on manufacturing ecosystems, quality standards, product innovation, intellectual property, skill development and export opportunities.

**<><>ROHAN/BHANU/0427/HRS**

**SJ::SUMIT MP-I 28.07.2026**

**PANCHAYATI RAJ- SAMARTH PORTAL**

Union Minister of Panchayati Raj, Rajiv Ranjan Singh has said that Panchayati Raj Institutions are central to India’s democratic and developmental journey. He said this while launching the Atmanirbhar Panchayat Programme and the SAMARTH Panchayat Portal in New Delhi. Mr Singh said that these initiatives mark a significant step towards building financially empowered, technologically enabled and self-reliant Panchayats in line with the vision of Viksit Bharat 2047. The Minister asserted that strengthening the Panchayati Raj Institutions with digital tools and

sustainable revenue streams will improve grassroots governance and accelerate inclusive rural development. Mr Singh said that the Atmanirbhar Panchayat Programme will enable Panchayats to identify local assets and opportunities and convert them into sustainable revenue-generating projects. He added that, the SAMARTH Panchayat Portal will facilitate seamless and transparent taxation, payments and monitoring of Panchayat revenues. On the occasion, the Minister also released the Model Own Source of Revenue Rules for Panchayati Raj Institutions.

**<><><> CB/SHIVANG/SUPARNA/0506 HRS**

**SJ MP-II 28.07.2026**

**CWG - MEDALS**

In the Commonwealth Games, India's Para Shot Putter Sharmila Dhankar won the gold medal in the women's shot put F57 event, with a season-best effort of 9.81m in Glasgow. Sharmila also became India's first-ever Commonwealth Games para-athletics gold medallist. Her triumph ended India’s 20-year wait for a para-athletics medal at the Games.

Indian High Jumper Sarvesh Kushare also clinched a silver medal in the men's high jump event at the Scotstoun Stadium. Competing in the final, Kushare cleared 2.25m before three unsuccessful attempts at 2.28m saw him settle for silver behind Jamaica's Romaine Beckford, who claimed gold.

Moreover, weightlifters Valluri Ajaya Babu and Gyaneshwari Yadav clinched a silver each, as India enjoyed another productive day at the Games. Valluri Babu narrowly missed the gold in the men's 79kg competition after finishing just 1kg behind Malaysia's Muhammad Erry Hidayat. Earlier in the day, Gyaneshwari opened India's account on the second day of competition by claiming silver in the women's 53kg event on her CWG debut.

Shot Putter Shilpa Shyla also secured a dramatic bronze medal in the women's shot put F57 event after a successful post-match protest and review stripped Nigeria's Eucharia Iyiazi of her valid mark.

With this, India's total medal count stands at 10 including 2 Gold, 5 Silver and 3 Bronze at the Glasgow 2026 Commonwealth Games.

Meanwhile, Indian Boxer Lovlina Borgohain is already assured of a medal at Glasgow 2026 after receiving a quarter-final bye in the women's 75kg event.

**CHIRAG/NET/0530 HRS**